

ప్రొద్దున్న తొమ్మిది గంటల వేళ. ఎండ తీక్షత మరీ లేక పోయినా రద్దీగా వున్న ఆ బస్సులో ప్రయాణం చిరాకు కల్గిస్తోంది. రకరకాల జనం బస్ నిండా. నేనైతే సీట్ దొరకడంతో కూర్చుని వున్నాను. కాని ఆ అమ్మాయి.... రోజూ నేనెక్కే స్టేజ్‌లోనే ఎక్కుతూంటుంది.

అమాయకంగా నిర్మలంగా పసి పాపలా వుంటుంది. ఆమెను చూసినప్పుడల్లా అన్పిస్తుంది. 'ఇంత సున్నితంగా, చూడంగానే మనసుకు శాంతిని ప్రసాదించే దేవతలా వున్న ఈమె కెందుకీ నగర వాసపు జంఝాటం' అని. హాయిగా, ప్రశాంతంగా ఎలాటి వేగంలేని జీవితం ఆమె ఎందుకు అనుభవించకూడదు? రాడ్‌కి ఆనుకుని నిలబడి వున్న ఆమె ముఖంలో అలసట నాకంటికి భరించరానిదిగా కన్పిస్తోంది. ప్రతి రోజూ ఆమె రాకను గమనించడం నేను ఉద్యోగంలో జేరిన ఈ ఏడాదిగా ఓ రొటీన్‌గా తయారైంది. కాని నాకు విసుగు తెప్పించని రొటీన్‌లో భాగం ఈ సన్నివేశమే.

తొమ్మిదిక్కాని బస్ రాదని తెల్సినా ఓ పది నిమిషాలు ముందుగానే బస్టాప్‌కి చేరిపోవడం నాకు అలవాటు. అందులోనూ రూమ్‌లో ఒంటరితనం నన్ను పొమ్మంటూ ఈ జనసమ్మర్దంలోకి తోస్తుంది. నేను వచ్చి నిలబడిన అయిదు నిమిషాలకి ఆమె, ప్రక్కనే భర్తతో కల్సి వస్తుంది. ఏ రోజూ ఆమె ఒంటరిగా రాదు. అతను భర్త అన్న విషయం అర్థమవుతూనే వుంది. అంత ప్రేమగా, ఆప్యాయంగా భార్యని బస్టాప్ వరకు దించి, ఓ రెండు క్షణాలు ఆమెకు కబుర్లు చెప్పి మరీ కదులుతాడు. అతని పట్ల నాకు గౌరవభావం రోజు రోజుకీ పెరుగుతూనే వుంది. భార్యల్ని హింసించే భర్తలు అని తెగరాసి పారేస్తారు ఈ పత్రికల వాళ్ళు. ఇలాంటి జంటలు వాళ్ళకంటికెందుకు కనపడవో! ప్! .. రోజూ నాకు ఆ సన్నివేశం క్రొత్తగా, అపురూపంగానే వుంటుంది. జాగ్రత్తగా 'నీకు నేనున్నాను సుమా' అని ఆమెను వెన్నంటివచ్చే ఆ యువకుడు నిజంగా ఆదర్శ భర్త నా దృష్టిలో.

అప్రయత్నంగా ఆలోచనల్లోంచి బయట పడి చూశాను. ఆమె దిగవలసిన స్టేజ్ అదే. నాకే ఆశ్చర్యం వేసింది. నాకు తెలీకుండానే నేను ఆమెకు సంబంధించిన విషయం పట్ల ఎంత ఎలర్ట్‌గా వున్నాను! ఆమె జనాన్ని తప్పించుకు దిగబోతుంటే ఈ జనానికి బుద్ధిలేదేం, తొలగి ఆమెకు దారి ఇవ్వరేం అని విసుక్కున్నాను. ఇదిగో సరిగ్గా ఈ స్టేజ్‌లోనే ఓ బాబ్డ్ హెయిర్ అమ్మాయి బస్సెక్కుతుంది. ఈ అమ్మాయిని చూస్తే నాకెందుకో చిరాకు. నాకే అర్థం కాదు అకారణంగా ఏర్పడే ఈ ఇష్టాయిష్టాలకి మూలమేమిటో! అయితే ఒకటి. ఈమె ప్రపంచంలో ఎలాగైనా బ్రతికెయ్యగలదు అని ఖచ్చితంగా అన్పిస్తుంది. ఆ రకమైన ఆత్మ విశ్వాసం ధీమా ముఖంలో ప్రస్ఫుటంగా కన్పిస్తాయి. అందుకే నాకు నచ్చడం లేదా? నాలోని పురుషాహంకారం తట్టుకోలేదా? ఇక ఆలోచించడానికి మనస్కరించలేదు. నేను దిగబోయే స్టేజ్ కోసం ఎదురు చూడడం మొదలు పెట్టాను.

కాలేజ్ చదువూ, స్నేహితుల మధ్య గడిపిన అందమైన రోజులూ అలా చూస్తుండగానే కనుమరుగైపోయాయి. ఉద్యోగం కోసం చేసిన ప్రయత్నాలు, ఆ దిగుళ్ళూ కూడా మర్చిపోయి యాంత్రికంగా జీవితంలో ఇమిడిపోయాను. ఎలాంటి చైతన్యం లేదు. ఎలాంటి ఎదురు చూపులూ లేవు. జీవితం నత్తనడకలు నడుస్తోంది. అసలు ఆగిపోయినట్లుంది జీవన గమనమే. మరి కొన్నాళ్ళు పోతే పెళ్ళి సంసారం ఆ మార్పుకి, ఆ ఒత్తిళ్ళకి మళ్ళీ అలవాటు పడిపోవడం.... ఓహ్!

ఏమిటీ జీవితం!? తల విదిల్చాను. ఆలోచన వల వల తెగింది.


రోజులైతే దొర్లిపోతూనే వున్నాయి. అయినా ఢిల్లీ లాంటి మహానగరంలో కాలం దొర్లించడం ఓ సమస్య కనుకనా? ఆమెను బస్టాప్‌లో రోజు

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి
భీమ సిమెంట్

అభిమానంగా చూస్తూనే వున్నాను. కొండంత అండలా వెన్నంటి వచ్చే ఆ భర్తని ఆరాధిస్తూనే వున్నాను. ఒక్క రోజు మాత్రం బస్టాప్‌కి వచ్చే సరికి ఆమె ముఖంలో అలసట కన్పిస్తూ వుండేది. ఇక ఆ రోజు నా మనోవ్యధ అంతా ఇంతా కాదు. నాకు దొరికే బస్ సీట్ ఆమెకు ఆఫర్ చేద్దామన్న ఆలోచన ఆచరణలో పెట్టేందుకు తగని ఊగిసలాట. ఎవరైనా ఏమనుకుంటారో! అసలు ఆమె నన్ను గురించి ఏమనుకుంటుందో అని భయం. ఎప్పుడైనా చేతిలో బరువుగా వున్న హ్యాండ్ బ్యాగ్ పట్టుకొమ్మని అందిస్తే మహాభాగ్యంలా, అలాటి సేవ కోసమే వేచి వున్నానన్నట్టు అందుకునేవాణ్ణి సీటులో కూర్చుని.

స్టాఫంతా ఒక్కొక్కరే తమ తమ సీట్లలోకి వస్తున్నట్టున్నారు. నయనా లేచి ఏమీ జరగనట్లే వెళ్ళి పోబోయి ఎందుకో చటుక్కున నా వైపు చూసింది. నేను 'నా కేం తెలీదు' అన్నట్టు తల తిప్పుకున్నాను. లంచ్ బ్రేక్‌లో లత కల్పించింది. ఆమె నాకు సీనియర్. నాకు ఆమె పట్ల గౌరవం, స్నేహ భావం వున్నాయి. తన పనేదో తనే, మంచి మనిషి. ఆమె దగ్గరున్న చనువుతోనే ''నయనాకి ఏమైంది'' అని అడిగాను లంచ్ బాక్స్ తెరుస్తూ ఆమె ఉపోద్ఘాతంగా అంది.

''నయనాకి ఈ మధ్యనే మ్యారేజ్ అయింది తెల్సుకదా?''



# దృక్కోణం

## నాదెళ్ళ అనూరాధ

ఆ రోజు ఆఫీసులో పనేమీ లేక ఏదో మ్యాగ్జైన్ తిరగేస్తున్నాను. మా సెక్షన్లో అందరూ ఏ 'టీ' లకో, మరో ఇతర రాచకార్యాలతో బయటకి వెళ్ళారు ఒక్క లత తప్ప. ఆమె ఏదో వర్క్ చూసుకుంటోంది తలవంచుకుని. ప్రక్క సెక్షన్లో నయనాషా వచ్చింది. లత ప్రక్కనే కుర్చీ లాక్కుని కూర్చుంది. తలెత్తి ఓ సారి వాళ్ళ వైపు చూసి నాధోరణిలో నేనున్నాను. సడన్‌గా వెక్కిళ్ళు విన్పించి తలెత్తి చూశాను. నయనా ఏడుస్తోంది. అక్కడ నేను కూడా వున్నానన్న ధ్యాస వున్నట్టులేదు. లతతో ఏదో చెప్పి కన్నీళ్ళు తుడుచుకుంటోందామె. కంట్రోల్ చేసుకోలేక వెక్కిళ్ళతో కూర్చుంది. నా మనసు చివుక్కుమంది.

ఆడ పిల్లల కళ్ళలో నీళ్ళు చూడలేని బలహీనత నాది. ''అయిన దానికి కాని దానికి కన్నీళ్ళు పెట్టుకుంటారు ఈ ఆడవాళ్ళు'' అని స్టేట్‌మెంట్ ఇచ్చే వాళ్ళతో ఏకీభవించను నేను. స్త్రీ కోమలమైనది. స్నిగ్ధమైనది. అపురూపంగా చూసుకోవలసిన వ్యక్తి అన్పిస్తుంది. ఇందులోనూ సమాజం తరతరాలుగా మా జాతికిచ్చిన ఆధిక్యత స్పష్టమవుతుంది. ఆడపిల్లని మగవాడెవరో చూసుకోవాలి జాగ్రత్తగా అంటే అస్వతంత్రురాలే ఆమె. నా మనోభావన ఇదే కాబోలు. ఇలాంటి పరస్పర విరుద్ధభావాలతో వాటి విశ్లేషణతో నా బుర్ర ఎప్పుడూ వేడెక్కిపోయి వుంటుంది.

తెల్సునన్నట్టు తలూపాను.

''అతనికి అంటే మిస్టర్ షాకి భార్య అంటే అనుమానం. అనుక్షణం తను వెంట వుండాలనుకుంటాడట. ఆఖరికి ఆఫీస్‌కి బయల్దేరుతుంటే తను బస్టాప్ వరకూవచ్చి బస్సెక్కించి వెళ్తాడట. సాయంత్రం ఇంటి దగ్గర బస్టాప్‌లో ఎదురు చూస్తుంటాడట. తలుపులన్నీ బిగించిన ఇంట్లో కూడా అనుమానపు కళ్ళతోనే చూస్తాడు. నయన సంగతి మన అందరికీ తెల్సు. ఎంత కల్మషం లేని అమ్మాయి!'' లత చెబుతూంది.

నా కళ్ళ ముందు ఆ బస్టాప్‌లో అమ్మాయి, ఆమె వెనుక అతనూ ... అతనూ అంతేనా? ఇన్నాళ్ళు అతని కళ్ళలో నాక్కనిపించే చూపుల వెనుక అంతరంగంలో అనుమానం దాక్కుందా? బాప్ రే . . . నాకు బుర్ర పని చేయడం మానేసింది.



అమెరికాలో దాదాపు ఎనభై లక్షల జంటలు వివాహం లేకుండా కలిసి వుంటున్నారు. వీరు సాధ్యమయినంత వరకు పిల్లలు పుట్టకుండా జాగ్రత్తలు తీసు కుంటారు. ఒకవేళ పిల్లలు పుడితే అనాథ శరణాలయానికి అప్పజెబుతారు.

డీ.కె. చదువుల బాబు,